నేడు మండల సర్వసభ్య సమావేశం

జన్నారం, జనవరి 18 : జన్నారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశాన్ని శుక్రవారం ఎంపీ పీ మాదాడి సరోజన అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అరుణారాణి తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

గ్రేస్ పాస్టర్స్ కమిటీ

జన్నారం, జనవరి 18 : మండల గ్రేస్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఖానాపూర్ పాస్టర్స్ నియోజకవర్గం అధ్యక్షుడు డానియేల్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏ జీవన్ ప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా ఎం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఎస్ దావిద్, సహకార్యదర్శిగా డీ సక్కారం, కోశాధికారిగా బీ సుభాష్, ముఖ్య సలహాదారులుగా టీ సంతోష్‌రాజ్, డీ సామ్యూల్, కే ఎజ్రా, సీహెచ్ ప్రేమనందం, ఆర్ ప్రకాశ్, బీ నరేశ్, ప్రచార కార్యదర్శిగా పురుషోత్తం ఎన్నికైనట్లు నియజకవర్గ అధ్యక్షుడు తెలిపారు.

పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

లక్షెట్టిపేట, జనవరి 18: మండలంలోని దౌడేపల్లికి చెందిన గాగిరెడ్డి లక్ష్మారెడ్డి(64) ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు ఎస్ఐ లక్ష్మణ్ గురువారం తెలిపాడు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మృతుడికి భార్య ఇద్దరు పిల్లలున్నారని ఉద్యోగ రీత్యా కూతురు కెనడాలో కుమారుడు హైదరాబాద్‌లో ఉంటున్నారని వృద్ధాప్యం దగ్గర పడడం పిల్లలు తనకు దూరంగా ఉండడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కొడుకు కుమారస్వామి ఫిర్యాదు మేరకు ఎస్ఐ-2 రామయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ పేర్కొన్నారు.

జిల్లా అధ్యక్షులకు సన్మానం

లక్షెట్టిపేట, జనవరి 18: రేషన్ డీలర్ల కమిటీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన మోటపల్కుల సత్తయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన అంకం మనోజ్‌ను గురువారం పట్టణంలోని ఐబీలో మండలంలోని రేషన్‌డీలర్లు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, కరీంనగర్: 91827 77679
జిల్లాలో: 91827 77671, 91827 77677

అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, కలెక్టర్ బదావత్ సంతోష్

బెల్లంపల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే వినోద్, కలెక్టర్ బదావత్ సంతోష్

మందమర్రి రూరల్ : నర్సరీని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్

బెల్లంపల్లి, జనవరి 18: ప్రభుత్వ అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్, కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. గురువారం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కొనసాగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులను పర్యవేక్షించి సమగ్ర నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రాల నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. పాఠశాలల్లో మూత్రశాలల నిర్మాణాలను రెండు నెలల లోగా పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. విద్యుత్, వ్యవసాయ, నీటిపారుదల, ఉద్యానవన, పురపాలక, ఇతరశాఖల పరిధిలో సాగుతున్న అభివృద్ధి పనులపై పదిరోజుల్లోగా మండలాలల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని, అందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి తాగునీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. విధులపై అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, డీఆర్డీవో శేషాద్రి, ముఖ్య ప్రణాళికాధికారి సత్యం, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల జీఎంలు మనోహర్, రవిప్రసాద్, నియోజకవర్గంలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మందమర్రి రూరల్ జనవరి18: మందమర్రి మండలంలోని మామిడిగట్టు గ్రామ పంచాయతీలో జీపీడీపీ ప్రణాళికల తయారీపై గురువారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ హాజరయ్యారు. సర్పంచ్ రాయలింగు అభివృద్ధి పనుల వివరాలు తెలిపారు. అభివృద్ధి ప్రణాళికలపై అదనపు కలెక్టర్ సూచనలి ఇచ్చారు. అనంతరంనర్సరీని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. సంవత్సరం నుంచి రేషన్ బియ్యం సరఫరా చేయడం లేదని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా తహసీల్దార్‌తో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు. ఆదిలాపేట్‌లో నర్సరీని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వెంకటాపూర్ గ్రామసభలో పాల్గొన్నారు. అనంతరం నర్సరీని సందర్శించి సం తృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో శశికళ, ఎంపీవో భీరయ్య, సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

వేమనపల్లిలో..

వేమనపల్లి, జనవరి 18 : మండలంలోని సుంపుటం, కల్లెంపల్లి, రాజారాం, దస్నాపూర్ గ్రామాల్లో సర్పంచ్‌లు తలండి స్వరూపారాణి, కొండగొర్ల బాపు, కుప్రం పద్మ, తాటిపాముల రాజేశ్వరి, స్పె షల్ ఆఫీసర్ బాపు అధ్యక్షతన గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఎంపీవో బాపురావు మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు నిర్దేశించిన గడువులోగా ఈ గ్రామ్ స్వరాజ్ పోర్టల్‌లో నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, కార్యదర్శులు సిరాజ్, సంతోష్, సుదర్శన్, పోశం, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

జైపూర్‌లో..

జైపూర్, జనవరి 18: గ్రామ, మండలస్థాయి అభివృద్ధి ప్రణాళికల తయారీలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయతీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజలు, పాలకవర్గం సమక్షంలో చర్చించారు. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో అనిల్, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కోటపల్లిలో..

కోటపల్లి, జనవరి 18 : కోటపల్లి మండలంలోని దేవులవాడ, రాంపూర్, ఎదుల్లబంధం, లింగన్నపేట, పారుపల్లి గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్‌పై గ్రామసభను నిర్వహించారు. అభివృద్ధి పనులపై ప్రణాళిక తయారు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రమేశ్, పిల్లి భారతి, నిర్మల, దాగామ రాజు, వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శులు దాము, కోట శ్యామల, సమ్మయ్య, సద్దనపు శిల్పాచారి, రాజలింగు, గ్రామస్తులున్నారు.

భీమారం మండలంలో..

భీమారం, జనవరి 18 : మండలంలోని బూర్గుపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో చేపట్టిన గ్రామ సభల్లో ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు. గ్రామాల్లో చేపట్టే పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. అనంతరం అభివృద్ధి ప్రణాళికలు రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, స్థానికులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యమందించాలి

- కాయకల్ప బృందం సభ్యులు

ల్యాబ్‌ను పరిశీలిస్తున్న కాయకల్ప బృందం సభ్యులు

బెల్లంపల్లి, జనవరి 18: దవాఖానకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని కాయకల్ప బృందం సభ్యులు డాక్టర్ అశోక్, క్వాలిటీ మేనేజర్ శివ తెలిపారు. గురువారం బెల్లంపల్లి ఏరియా దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆపరేషన్ థియేటర్, ల్యాబ్‌ను పరిశీలించారు. ఔట్ పేషంట్‌తో మాట్లాడారు. వార్డుల్లో కలియ తిరిగి రోగులను వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వైద్యుల అటెండెన్స్ రిజిష్టర్‌ను పరిశీలించారు. ల్యాబ్‌లో పరికరాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో దవాఖాన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

కోటపల్లి, జనవరి 18 : కోటపల్లి మండలం జనగామలో రూ.3 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను సర్పంచ్ గట్టు లక్ష్మణ్ గౌడ్ ప్రారంభించారు. ఎస్టీ కాలనీలో కాలనీ వాసుల సౌకర్యార్థం జడ్పీ నిధులు రూ.3 లక్షలతో రోడ్డు పనులు ప్రారంభించడంతో పాటు ఇప్పటికే రూ.2లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మించినట్లు సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు గరీబ్‌ఖాన్, మాజీ ఎంపీపీ దుర్గం వెంకటస్వామి, మాజీ సర్పంచ్ అల్లూరి చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు రాజన్న, గట్టు తిరుపతి గౌడ్, పూరెళ్ల శంకరయ్య, గంట దామోదర్ గౌడ్, సందీప్ గౌడ్, గంట సంతోష్ గౌడ్, గంట శేఖర్ గౌడ్, గట్టు శ్రీనివాస్ గౌడ్, రమేశ్ గౌడ్, అమీర్‌ఖాన్, గట్టు శ్రీనివాస్ గౌడ్, నలిమేల బుచ్చయ్య, కొడిశెట్టి రాజన్న, కంభగోని రవీందర్, అడ్డూరి సమ్మయ్య, తలండి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత

క్రికెట్ కిట్ అందజేస్తున్న శ్రీరామమూర్తి దంపతులు

లక్షెట్టిపేట, జనవరి 18: శ్రీశివ సాయి గణేశ్ సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన యువకులకు గురువారం క్రికెట్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి వ్యవస్థాపకుడు పాటి బండ్ల శ్రీరామ్మూర్తి ప్రసన్న దంపతులు మాట్లాడుతూ మనవడు రామ్ జన్మదినం సందర్భంగా యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు సుమారు పదివేల రూపాయల విలువగల క్రికెట్ కిట్ అందజేస్తున్నట్లు తెలిపారు. యువత క్రీడల్లో రాణించాలని, తోటి వారితో సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నల్మాసు ధనలక్ష్మి, శ్రీనివాస్, వినోద్‌శర్మ, పెట్టెం తిరుపతి, బోనగిరి లక్ష్మణ్, కొజర్ల ప్రసాద్, పాలకుర్తి శ్రీనివాస్, క్రికెట్ క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

ఖాజా గరీబ్ నవాజ్ చట్టి షరీఫ్ ముబారక్ వేడుకలు

బెల్లంపల్లి, జనవరి 18: తాజ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో రాజస్థాన్‌లోని ఖాజా గరీబ్ నవాజ్ చట్టి షరీఫ్ ముబారక్ వేడుకలు గురువారం బెల్లంపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ కం టి దవాఖానలో కంటి ఆపరేషన్ చేయించుకున్న వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు. సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్మాన్ మాట్లాడుతూ ఖాజా గరీబ్ నవాజ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు అలీమ్, సభ్యులు ఎండీ అజ్గర్ పాషా, శ్రీను, పాస్టర్ సమ్మయ్య పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

బెల్లంపల్లి, జనవరి 18:ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యయన కేంద్రంలో డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని కేంద్రం కో ఆర్డినేటర్, కళాశాల ప్రిన్సిపాల్ టీఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశానికి ఇంటర్మీడియట్ తత్సమాన అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. వివాహితులు, తాత్కాలిక ఉద్యోగులకు ఇది సరైన అవకాశమని వివరించారు. ఆసక్తి గల వారు కళాశాల అధ్యయన కేంద్రం అడ్మిషన్ ఇన్‌చార్జిని సంప్రదించాలని సూచించారు.

అతిథి అధ్యాపకులకు..

లక్షెట్టిపేట, జనవరి 18: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ బీఈడీ కోర్సుల్లో రాజనీతి శాస్త్రం, అర్థ శాస్త్రం బోధించేందుకు అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జైకిషన్ ఓజా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టుల్లో పీజీలో 60శాతం మార్కులు ఉత్తీర్ణత సాధించి ఉండాలని, పీహెచ్‌డీ, నెట్, సెట్, బీఈడీ చేసిన వారికి మొదటి ప్రాధాన్యం ఉంటుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 29వ తేదీ లోపు సాయంత్రం 4 గంటల లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన వాళ్లకు 24న ఇంటర్వ్యూతోపాటు డెమో క్లాసులు ఉంటాయని ప్రకటనలో పేర్కొన్నారు.

ఓటరు సవరణ శిబిరాలు

సీసీసీ నస్పూర్, జనవరి 18: ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు సవరణ కోసం రెండు రోజుల పాటు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు నస్పూర్ తహసీల్దార్, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వనజారెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ నెల 20, 21 తేదీల్లో బూత్ లెవల్ అధికారులు సంబంధిత ముసాయిదా ఓటరు జాబితా, సంబంధిత ఫారాలతో ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండినవారు నూతన ఓటరు నమోదు, వయస్సు నిండి ఇంత వరకు ఓటరుగా నమోదు కాని వారు, ఓటరు జాబితాలో పేరు, అడ్రస్ తదితర సవరణలు, మార్పులు, తొలగింపులు, అభ్యంతరాల దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు.

ఆలయ హుండీ లెక్కింపు

మంచిర్యాల ఏసీసీ, జనవరి 18 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని విశ్వనాథ స్వామి ఆలయ హుండీలను గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి బీ రమేశ్, ఆలయ ఈవో ముక్త రవి పర్యవేక్షణలో లెక్కించారు. రూ.4.33 లక్షలు ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది, లలిత సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో పూజలు

హోమ పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, గ్రామస్తులు

సీసీసీ నస్పూర్, జనవరి 18: నస్పూర్ మున్సిపాలిటీలోని సింగాపూర్ పునరావాసకాలనీలోని పోచమ్మ ఆలయంలో పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన ఈ ఆలయంలో విగ్రహ ప్రాణప్రతిష్ఠ చేసి 41 రోజులు అవుతున్న సందర్భంగా గ్రామస్తులు మండల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజారి అరుణ్‌శర్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు తోట చందు, సీపతి సతీశ్, సీపతి తిరుపతి దంపతులు హోమం కాల్చి పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావులు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యేను గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంట జగ్గయ్య, పెరుమాళ్ల జనార్ధన్, కుంట రామన్న, కాటం రాజు, చెల్ల విక్రం,జాడి భానుచందర్, అడ్ల కొండ రవిగౌడ్, కందుల ప్రశాంత్, శెట్టి రమణ, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థి చదువు కోసం సాయం

మంచిర్యాల అర్బన్, జనవరి 18 : సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న తొగరి అరుణ్ కుమార్‌కు సంబంధించిన సంవత్సర ఫీజు రూ. 14 వేలను కొంకుముట్టి సాయిరాం గురువారం పాఠశాల కార్యదర్శి మహేందర్‌కు అందజేశారు.

28న ఏబీఏపీ సమావేశం

శ్రీరాంపూర్, జనవరి 18 : ఈ నెల 28న ఆదివారం ఖమ్మంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ(ఎబీఏపీ) తెలంగాణా రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహిస్తామని రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్‌రావు, కార్యదర్శి పుల్లం రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాసు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, అన్ని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, జాతీయ కార్యవర్గ, సమితి సభ్యులు హాజరు కావాలని కోరారు.

మున్సిపల్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు

దీక్షలను ప్రారంభిస్తున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ

సీసీసీ నస్పూర్, జనవరి 18: నస్పూర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ, నస్పూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కొయ్యల వెంకటి ప్రారంభించారు. మూడేళ్లుగా ఈపీఎఫ్ డబ్బులను వెంటనే తమ పీఎఫ్ ఖాతాలో జమ చేయాలని, కొత్తగా తీసుకున్న కార్మికుల పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా 1వ తేదీన కార్మికులందరికీ జీతాలు అందజేయాలని అధికారులను కోరారు. ఈ దీక్షల్లో ప్రధాన కార్యదర్శి దాసరి రాజేశ్వర్, ఉపాధ్యక్షుడు మద్దెర్ల సతీశ్, మాడుగుల రాజం, గారె లింగయ్య, అడ్డకొండ ప్రభాకర్, గారె కిష్టయ్య, దాసరి రమ, కాంపెల్లి రాజం, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో విచారణ

విచారణ చేస్తున్న అధికారులు

దండేపల్లి, జనవరి 18 : దండేపల్లి మండలంలోని లింగాపూర్ ఆదర్శ పాఠశాలను మండల విద్యాధికారి రవీందర్, విచారణ అధికారి సర్దార్ అలీ గురువారం సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న పరిణామాలపై ప్రిన్సిపాల్ అనీలాను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికలో సిరా వేయడం, టీ షర్టుల కోసం విద్యార్థుల నుంచి రూ.1500 వసూలు చేసినట్లు, పాఠశాల వార్షికోత్సవానికి రూ.200 వసూలు చేసినట్లు ఆరోపణలు రావడం, ఇష్టారీతిన సెలవులను వినియోగించడం, పాఠశాలలో మత ప్రచారం చేస్తున్నట్లు ఆరోపణలపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రిన్సిపాల్-ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలో జరుగుతున్న పరిణామాలపై విచారణ చేపట్టామన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

సరిహద్దుల్లో తనిఖీలు..

మహారాష్ట్ర నుంచి పడవల్లో వచ్చిన వారిని తనిఖీ చేస్తున్న పోలీసులు

వేమనపల్లి, జనవరి 18 : వేమనపల్లి సమీపంలోని తెలంగాణ- మహారాష్ట్ర సరిహద్దున ఉన్న ప్రాణహిత నది తీర ప్రాంతాల్లో గురువారం నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు డ్రోన్ కెమెరాతో నిఘా ఏర్పాటు చేశారు. డ్రోన్‌కెమెరాలను ఎగురవేసి నది తీర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మహారాష్ట్ర నుంచి నదిలో పడవల ద్వారా వచ్చిన ప్రయాణికులను తనిఖీ చేసి వివరాలు సేకరించారు.

రిపబ్లిక్ డే వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

సమీక్ష నిర్వహిస్తున్న జీఎం ఏ. మనోహర్

రామకృష్ణాపూర్, జనవరి 18:మందమర్రిలో సింగరేణి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ ఆదేశించారు. గురువారం స్థానిక జీఎం కార్యాలయంలో పలు విభాగాల అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందమర్రిలోని స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించాలని వీక్షకులలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, డీవైజీఎం ఈ అండ్ ఎం జీ నాగరాజు, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్‌సుందర్, కే.కే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఏరియా స్టోర్స్ ఎస్ఈ పైడీశ్వర్, రామకృష్ణాపూర్ ఏరియా దవాఖాన డీవైసీఎంవో ఎం. ఉష, పలు డిపార్ట్మెంట్ల అధికారులు అన్ని గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

మందమర్రి, జనవరి 18: మందమర్రి ఏరియా జీఎం ఏ మనోహర్ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డబ్ల్యూ. పీఎస్ అండ్ జీఏ క్రీడాకారులు, కళాకారులకు దుస్తులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ రాబోయే కాలంలో ఇంకా క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో రాణించి సింగరేణి సంస్థకి మంచి పేరు తీసుకురావాలని, కోల్ ఇండియా స్థాయిలో మరెన్నో బహుమతులు గెలుపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్‌సుందర్, అధికారుల సంఘం అధ్యక్షుడు పైడీశ్వర్, డీవైపీఎం మైత్రేయ బంధు క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, క్రీడల సమన్వయకర్త రవికుమార్, జనరల్ కెప్టెన్ చిన్నయ్య, గ్రౌండ్ ఇన్‌చార్జి నస్పూరి తిరుపతి, అధికారులు యూనియన్ నాయకులు క్రీడాకారులు, కళాకారులు పాల్గొన్నారు.

గుండె జబ్బులపై కార్మికులకు అవగాహన

శ్రీరాంపూర్, జనవరి 18 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 6గనిపై గురువారం సింగరేణి ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గుండె జబ్బులపై అవగాహన సదస్సు నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా హెల్త్ ఆఫీసర్ లోక్‌నాథ్‌రెడ్డి, రెస్క్యూ సిబ్బంది సదాశివ గుండె పోటుకు గురైనప్పుడు ప్రాథమికంగా చేయాల్సిన చికిత్స, జాగ్రత్తలు వివరించారు. ఉద్యోగులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. పౌష్టికాహారం, కూరగాయలు తీసుకోవాలని సూచించారు. కార్మికుల ఆరోగ్యమే సంస్థకు కొండంత బలమన్నారు. ఈ కార్యక్రమంలో గని సేఫ్టీ ఆఫీసర్ కాదాసి శ్రీనివాస్, డిప్యూటీ మేనేజర్ కొమురయ్య, ఈఈ శ్యామ్‌కుమార్, మహేశ్, సీనియర్ పీవో సునీల్‌కుమార్, ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, నాయకులు నగేశ్, తోట మహేశ్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా గద్దె నిర్మాణంపై వివాద